క్లుప్తంగా

విజేతలకు బహుమతుల ప్రదానం


బహుమతులందుకుంటున్న క్రికెట్ టీం

చొప్పదండి: పట్టణంలో వారం రోజుల పాటు నిర్వహించిన సీపీఎల్ క్రికెట్ పోటీల్లో గెలుపొందిన జట్లకు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం బుధవారం బహుమతుల ప్రదానం చేశారు. నాలుగోవార్డు క్రికెట్ జట్టు రూ.20 వేలు, రన్నరప్ ఎనిమిదో వార్డు క్రికెట్ జట్టుకు రూ.10 వేల బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మరిమడ్ల రాజు, పెరుమాండ్ల గంగయ్య, కొట్టె అశోక్, చేపూరి సత్యనారాయణ, బత్తిని ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

ప్యాంట్లు పంపిణీ చేయాలి

చొప్పదండి: ప్రభుత్వ పాఠశాలల్లోని ఆరు, ఏడో తరగతి విద్యార్థులకు నిక్కర్లకు బదులు ప్యాంట్లు పంపిణీ చేయాలని ఎంపీటీసీల ఫోరం మండల కన్వీనర్ సింగిరెడ్డి కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. మండలంలోని రాగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులకు వ్యాయామ దుస్తులు కూడా అందించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం మొగిలి లచ్చయ్య, కర్ర వెంకటరామిరెడ్డి, గసికంటి అజిత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రపంచ బాలకార్మికుల వ్యతిరేక దినోత్సవం

హుజూరాబాద్: అంబేద్కర్ కూడలి వద్ద బుధవారం ప్రపంచ బాలకార్మికుల వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు. ముఖ్య అతిథిగా తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్ హాజరై మాట్లాడారు. 14 ఏళ్లలోపు పిల్లలకు ఉచిత విద్య అందించాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని పేర్కొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

మానకొండూర్: మండలంలోని పోచంపల్లి మోడల్ స్కూల్‌లో అవర్లీ బేస్ట్ పీజీటీ పోస్టు ఖాళీగా ఉందని ప్రిన్సిపాల్ అర్చన ప్రియదర్శిని బుధవారం ప్రకటనలో తెలిపారు. ఎంఏ (ఇంగ్లిష్), బీఈడీ అర్హత ఉన్నవారు ఆహ్వానితులని, రెండేళ్ల బోధన అనుభవం ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఎంఏ ఇంగ్లిష్‌లో 55 శాతం ఉత్తీర్ణత సాధించివారు శనివారం డెమోకు సర్టిఫికెట్లతో హాజరుకావాలన్నారు.

ఆర్థికసాయం అందజేత


నగదు అందిస్తున్న ఎంపీటీసీ దేవిక

గంగాధర: మండలంలోని ఉప్పరమల్యాల గ్రామానికి చెందిన వలస కార్మికుడు సుందరగిరి రమేశ్ బ్రెయిన్ ట్యూమర్‌తో మృతి చెందగా ఆయన కుటుంబానికి సామాజిక కార్యకర్త తూడి లచ్చన్న ఆర్థికసాయం చేశారు. రమేశ్ జీవనోపాధి కోసం దుబాయికి వెళ్లి గత నెలలో మృతి చెందగా దాతల సహకారంతో మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చి దహనసంస్కారాలు చేశారు. విషయం తెలుసుకున్న లచ్చన్న బుధవారం ఆయన కుటుంబాన్ని పరామర్శించి రూ. పదివేలు అందించాడు.

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామానికి చెందిన గజ్జెల రవికి రుద్రారం ఎంపీటీసీ గుర్రం దేవికరాజశేఖర్‌గౌడ్ దాతల సహకారంతో సమకూర్చిన రూ.42 వేలు అందజేశారు. కార్యక్రమంలో నాయకులు చిలుముల శ్రీనివాస్, నాగం మోహన్, చిలుముల లక్ష్మణ్ పలువురు పాల్గొన్నారు.

పరామర్శ

రోడ్డు ప్రమాదంలో మృతిచెందిన వేములవాడ మండలం శాత్రాజుపల్లి గ్రామ జిల్లా పరిషత్ పాఠశాల హెచ్ఎం తాళ్లపల్లి సత్తమ్మ కుటుంబాన్ని బుధవారం రామడుగు సింగిల్ విండో చైర్మన్ వీర్ల వెకటేశ్వర్‌రావు పరామర్శించారు. వెలిచాల గ్రామంలోని ఇంటికి వెళ్లి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.

మిత్రుడి కుటుంబానికి స్నేహితుల అండ

చిగురుమామిడి: మండలంలోని ఇందుర్తికి చెందిన మాడిశెట్టి రవీందర్ కొన్నేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. బుధవారం 1986–87 పదో తరగతి విద్యార్థులు రూ. 30 వేలు రవీందర్ భార్యకు అందించారు. యాభై కిలోల బియ్యం, నిత్యావసర సరుకులు అందించారు. కార్యక్రమంలో రవీందర్, రాజశేఖర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, కుమారస్వామి, శ్రీనివాస్, శ్యాంసుందర్, రాజయ్య, రాజయ్య, పోచయ్య పలువురు పాల్గొన్నారు.


నగదు, బియ్యం అందిస్తున్న స్నేహితులు

‘ఇంటిగ్రేటెడ్’ పనులు ఇంకెన్నాళ్లు..?

- రూ.3 కోట్లతో మూడేళ్ల క్రితం శంకుస్థాపన
- నత్తనడకన నిర్మాణ పనులు
- నీరుగారుతున్న ప్రభుత్వ లక్ష్యం
- త్వరగా పూర్తి చేయాలంటున్న పట్టణ ప్రజలు


2021లో శంకుస్థాపన చేసిన శిలాఫలకం


అసంపూర్తిగా సమీకృత మార్కెట్

జమ్మికుంట: మున్సిపల్ పరిధి క్రమక్రమంగా విస్తరిస్తోంది. ఆధునిక హంగులతో పట్టణ ప్రజల సౌకర్యాల కోసం ఇంటిగ్రేటెడ్(సమీకృత) మార్కెట్ ఏర్పాటుకు మున్సిపల్ పాలక వర్గం ముందడుగు వేసింది. అన్నిరకాల కూరగాయాలు, మటన్, చికెన్, ఫిష్ ఒకే చోట లభించాలని పనులు ప్రారంభించిప్పటికి లక్ష్యం నెరవేరడం లేదు. కూరగాయల కొనుగోలుకు ప్రజలు రావడం లేదని వ్యాపారులు రోడ్లపైనే అమ్మకాలు సాగిస్తున్నారు. వేగవంతంగా పూర్తి చేయాల్సిన సమీకృత మార్కెట్ పనులు మూడేళ్లుగా నత్తనడకన సాగుతున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పనులు పూర్తి చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

రూ. 3 కోట్ల వ్యయంతో..

పట్టణంలోని పాత వ్యవసాయ మార్కెట్‌లోని రెండెకరాల స్థలాన్ని మార్కెట్‌శాఖ ద్వారా ప్రభుత్వం మంజూరు చేసింది. ఆ స్థలంలో రూ. 3 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టింది. సుమారు 20 గదులతో సమీకృత మార్కెట్ నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రజలకు సౌకర్యంగా పట్టణ నడిబొడ్డున ఉంటుందని 2021లో శంకుస్థాపన చేసిప్పటికీ ఏళ్లగా పనులు నత్తనడకగా సాగుతున్నాయి.

రూ.1.40 కోట్లతో కూరగాయల మార్కెట్..

పాత వ్యవసాయ మార్కెట్ స్థలంలో ఇప్పటికే రూ.1.40 కోట్లతో కూరగాయల మార్కెట్ వినియోగంలోకి వచ్చింది. మండల పరిధిలోని కూరగాయలు పండించే రైతులు, హోల్‌సెల్, రిటైల్ వ్యాపారులకు స్థలాలు కేటాయించారు. మార్కెట్ నిర్వహణ కొనసాగుతోంది. క్రమక్రమంగా పట్టణ ప్రజలు కొత్త కూరగాయల మార్కెట్‌కు రాకపోకలు సాగిస్తున్నారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పూర్తయితే పట్టణ ప్రజలకు మరింత సౌకర్యంగా ఉంటుంది.

అందుబాటులోకి తీసుకువస్తాం



టీయూఎఫ్ఐడీసీ నుంచి నిధులు మంజూరు కావాల్సి ఉంది. ఇప్పటి వరకు 70 శాతం పనులు పూర్తయ్యాయి. పట్టణ జనాభాకు అనుగుణంగా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణం చేపడుతున్నాం. పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తాం.

– ఎండీ అయాజ్, మున్సిపల్ కమిషనర్, జమ్మికుంట

మౌలిక వసతులు కల్పించాలి



సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి. ప్రజలు, కూరగాయల వ్యాపారస్తులకు పూర్తి స్థాయిలో మౌలిక వసతులు కల్పించాలి. హోల్‌సెల్, చిరువ్యాపారులపై ఆర్థిక భారం వేయకుండా ప్రజలకు సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలి.

–వాసు వద్లూరి, జనతదళ్ (సెక్యూలర్) పార్టీ రాష్ట్ర కార్యదర్శి

‘కార్పొరేట్’కు దీటుగా సర్కార్ స్కూళ్లు


చొప్పదండి: దుస్తులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం


హుజూరాబాద పట్టణంలో ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి

చొప్పదండి: కార్పొరేట్ స్కూళ్లకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్య అందుతుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేశారు. పదిలో 10జీపీఏ సాధించిన ఎలిగేటి సవితకు రూ. 5 వేల ప్రోత్సాహకం అందించారు. పాఠశాల ప్రహరీ నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానన్నారు.

గంగాధర: మండల కేంద్రంలోదుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడంతో పాటు బడిబాట కార్యక్రమాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్‌హబ్‌గా మార్చుతామన్నారు.

హుజూరాబాద్: విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేవి పాఠశాలలే అని హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. పట్టణంలోని బాలికల పాఠశాలలో పాఠ్యపుస్తకాలు,యూనిఫామ్‌లు పంపిణీ చేశారు.

గన్నేరువరం: విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందని గన్నేరువరం హెచ్ఎంరామయ్య అన్నారు.

శంకరపట్నం: కేశవపట్నంలో యూనిఫామ్స్ అందించారు. జెడ్పీటీసీశ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీ అనిల్, ఎంఈవో కేవీ. నర్సింహారెడ్డి పాల్గొన్నారు.

సైదాపూర్: ఎంపీపీ ప్రభాకర్‌రెడ్డి దుస్తులు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లోనే చదువుకుంటే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

రామడుగు: ఎంపీపీ జవ్వాజీ హరీశ్ పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్స్ అందజేశారు.

చిగురుమామిడి: మండలంలోని పాఠశాలల్లో విద్యార్థులకు ఉపాధ్యాయులు పూలతో స్వాగతం పలికారు. మండల కేంద్రంలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జెడ్పీటీసీ గీకురు రవీందర్ పాఠశాల యూనిఫామ్ పంపిణీ చేశారు.

జమ్మికుంట: మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో యూనిఫామ్స్ పంపిణీ చేశారు. విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యనభ్యసించాలని సూచించారు. జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరామ్ శ్యామ్ విద్యార్థులకు దుస్తువులు అంజేశారు.

మానకొండూర్: మండల కేంద్రంలో జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్ దుస్తులు, పుస్తకాలు అందజేశారు.


గన్నేరువరంలో..


జమ్మికుంటలో మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు..


బొమ్మనపల్లిలో విద్యార్థులకు స్వాగతం

కష్టపడే కార్యకర్తలను పార్టీ గుర్తిస్తుంది

జమ్మికుంట: పార్టీ కోసం కష్టపడి పని చేసే కార్యకర్తలను కాంగ్రెస్ గుర్తిస్తుందని హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ అన్నారు. యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఇటీవల నియామకమైన ఎండీ సజ్జిద్‌ను బుధవారం పార్టీ కార్యాలయంలో శాలువాతో సన్మానించారు. రాబోయే ఎన్నికల్లో కార్యకర్తలకు అవకాశాలు కల్పిస్తామని, కలిసి కట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎండీ రంజాన్, యాట్ల అశోక్ పింగిలి రమేశ్, దొడ్డె నవీన్, గోపాల్‌రావు, శాబొద్దీన్, దౌలత్, పర్వేజ్, విష్ణుదాసు వంశీ, కల్లపల్లి వినోద్, అష్రఫ్‌అలీ, రాజ్‌కుమార్, సోహెల్, సలుబాబా, మురళి తదితరులు పాల్గొన్నారు.

డీసీసీ కార్యదర్శిగా హరిప్రసాద్‌రెడ్డి

వీణవంక: మండలంలోని నర్సింగాపూర్ గ్రామానికి చెందిన గూటం హరిప్రసాద్‌రెడ్డిని డీసీసీ కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఉత్వర్వులు జారీ చేయగా హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి వొడితెల ప్రణవ్ బాబు బుధవారం నియామకపత్రం అందజేశారు. నియామకానికి సహకరించిన మంత్రి పొన్నం ప్రభాకర్, అధ్యక్షుడు కవ్వంపల్లి సత్యనారాయణ, పార్టీ శ్రేణులకు హరిప్రసాద్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వంగల కొండల్‌రెడ్డి, కర్ర రవీందర్‌రెడ్డి, శివరాత్రి రాజు, కట్కూరి రాజేందర్ రెడ్డి, గుటం సమ్మిరెడ్డి, నరసింహారెడ్డి పాల్గొన్నారు.


నియామకపత్రం అందజేస్తున్న ప్రణవ్‌బాబు

- **పాల సంఘం కార్యవర్గం**

చిగురుమామిడి: మండలంలోని ఉల్లంపల్లి గ్రామ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం (కరీంనగర్ డెయిరీ) అధ్యక్షుడిగా పత్తెం రవీందర్ ఎన్నికయ్యారు. బుధవారం సంఘం ఆవరణలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో డైరెక్టర్లుగా హన్మయ్య, మల్లయ్య, తిరుపతి, సమ్మయ్య, తిరుపతి, రాజు, రాజమొగిలి, రాజేంద్రప్రసాద్‌ను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రూట్ సూపర్‌వైజర్ సీత రవి, కార్యదర్శి ప్రభాకర్ పలువురు ఉన్నారు.

- **వారసంత వేలం**

గన్నేరువరం: మండలకేంద్రంలో నిర్వహించే కూరగాయల వారసంతకు బుధవారం ఎంపీవో నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ఆవరణలో వేలం నిర్వహించారు. జువ్వాజి రవి రూ.1.30 లక్షలకు వేలం దక్కించుకున్నాడు. అలాగే 17 దుకాణా సముదాయాలకు వేలం నిర్వహణకు ఎలాంటి డిపాజిట్లు రాకపోవడంతో వాటి వేలం నిలిపివేశారు. కార్యదర్శి వెంకటేశ్, గ్రామస్తులున్నారు.

మెకానికల్ ఇంజినీర్‌తో అపార అవకాశాలు

హుజూరాబాద్‌రూరల్: శాస్త్ర,సాంకేతిక పరిశోధనల్లో మెకానికల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు అపార అవకాశాలున్నాయని కిట్స్ కళాశాల డైరెక్టర్ డాక్టర్ కందుకూరి శంకర్ అన్నారు. బుధవారం మండలంలోని సింగాపూర్ కిట్స్ ఇంజినీరింగ్ కళాశాలలో మెకానికల్ ఇంజినీరింగ్ ఫైనలియర్ విద్యార్థులకు జూనియర్లు వీడ్కోలు పలికారు. మెకానికల్ ఇంజినీరింగ్‌లో అపార ఉపాధి అవకాశాలు ఉన్నాయని, చివరి సంవత్సరం విద్యార్థులకు క్యాంపస్ ప్లేస్మెంట్స్‌లో ఉద్యోగాలు వచ్చాయన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె.ఈశ్వరయ్య మాట్లాడుతూ.. చివరి సంవత్సర విద్యార్థులకు వీడ్కోలు పలకడం మంచి సాంప్రదాయమని, విద్యార్థులు తాము పనిచేస్తున్న సంస్థల్లో మంచి పేరు తెచ్చుకొని కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు తెప్పించేందుకు కృషి చేయాలన్నారు. సీనియర్లు జూనియర్లకు తగిన సలహాలు ఇవ్వాలన్నారు. మెకానికల్ విభాగాధిపతి, డీన్ డాక్టర్ ఎంవీ సతీష్ కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు స్టార్టప్ కంపెనీలు పెట్టేందుకు ముందుకురావాలని, సమాజానికి సేవ చేయాలని పిలుపునిచ్చారు. సభలో కళాశాల శిక్షణ, ఉపాధి సమన్వయకర్త డాక్టర్ కే విజయలక్ష్మి, అధ్యాపకులను శాలువాలతో సత్కరించారు. సభలో కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జి. మల్లయ్య, సివిల్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ అనిల్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


డ్యాన్స్ చేస్తున్న విద్యార్థులు

గండి పూడ్చండి



రామడుగు: గతేడాది కురిసిన భారీ వర్షాలకు కరీంనగర్ – జగిత్యాల ప్రధాన రహదారి పక్కన మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామ శివారులో భారీ గండి పడింది. వరదనీరు భారీగా రావడంతో రోడ్డు పక్కన మట్టి కొట్టుకపోవడంతో మూడు మీటర్ల మేర గండి ఏర్పడింది. ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత అధికారులు తక్షణం స్పందించి రోడ్డు పక్కన పడిని పూడ్చాలని కోరుతున్నారు.



15 ఏళ్లకు పునఃప్రారంభం

గన్నేరువరం: మండలంలోని చొక్కారావుపల్లె గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల తలుపులు 15 ఏళ్లకు తెరుచుకున్నాయి. 2009లో ఉమ్మడి బెజ్జంకి మండలంలో ఉన్న పాఠశాల విద్యార్థులు లేక మూతబడింది. బుధవారం 22 మంది విద్యార్థులు పాఠశాలకు హాజరు కాగా ఇన్‌చార్జి మండల విద్యాధికారి శ్రీనివాస్‌రెడ్డి కేక్ కట్ చేసి స్కూల్‌ను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుందని, పాఠశాల రీఓపెన్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ, స్థానిక నాయకులు, గ్రామస్తుల సహకారంతో సాధ్యమైందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శంకర్, ఎంపీవో నర్సింహారెడ్డి, ఉపాధ్యాయుడు శ్రీధర్, మాజీ సర్పంచులు ముస్కు కరుణాకర్‌రెడ్డి, చిట్కూరి అనంతరెడ్డి, అంగన్‌వాడీ టీచర్ శారద, గ్రామస్తులు పాల్గొన్నారు.

రేకొండలో ఘనంగా ఎల్లమ్మ జాతర

చిగురుమామిడి: మండలంలోని రేకొండలో బుధవారం శ్రీరేణుకా ఎల్లమ్మతల్లి బోనాల జాతర నిర్వహించారు. గౌడ సంఘం అధ్యక్షుడు పాకాల రమేశ్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటి నుంచి మహిళలు నెత్తిన బోనంతో ఊరేగింపుగా ఆలయానికి వెళ్లారు. అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం ఉపాధ్యక్షుడు సత్యనారయణ, కార్యదర్శి రాములు, ఎంపీటీసీ సంధ్యరమేశ్, సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీధర్ రెడ్డి, తాజామాజీ సర్పంచ్ రజితశ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ కొండయ్య, సభ్యులు వెంకటయ్య, శ్రీనివాస్, కుమార్, లస్మయ్య, రాజమల్లు పాల్గొన్నారు.


ఎల్లమ్మతల్లిని దర్శించుకుంటున్న భక్తులు

‘పొన్నం’పై ఆరోపణలు సిగ్గుచేటు

జమ్మికుంట: రాజకీయ భిక్ష పెట్టిన మంత్రి పొన్నం ప్రభాకర్‌పై ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఆరోపణలు చేయడం సిగ్గుచేటని సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకుడు, జమ్మికుంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని ఆయన నివాసంలో మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవలేదనే అక్కసుతో మతిభ్రమించి మాట్లాడుతున్నారని, అసెంబ్లీ ఎన్నికల్లో సెంటిమెంట్‌తో గెలిచి బూడిద లారీలకు వే బిల్లులు ఉండవనే కనీస పరిజ్ఞానం లేకుండా మాట్లాడటం సరికాదని అన్నారు. పొన్నంపై అసత్య ఆరోపణలు చేస్తే నియోజకవర్గంలో తిరుగనివ్వమని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు సాయిని రవి, కౌన్సిలర్ దిడ్డి రాము, గద్దం దీక్షత్, మైస మహేందర్, చంద్రగిరి శ్రీనివాస్, కాగితం శ్రీనివాస్, బొమ్మ శ్రీనివాస్, సతీశ్‌రెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న తుమ్మేటి సమ్మిరెడ్డి

వేలం నిర్వహించొద్దని సీపీఐ ధర్నా


గన్నేరువరం గ్రామ పంచాయతీ ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

గన్నేరువరం: మండల కేంద్రంలో నిర్వహించే దుకాణ సముదాయాలు, కూరగాయల వారసంత వేలం రద్దు చేయాలని కోరుతూ బుధవారం సీపీఐ నాయకులు గ్రామ పంచాయతీ ఎదుట ధర్నా నిర్వహించారు. మౌలిక వసతులు కల్పించిన తర్వాతనే వేలం నిర్వహించాలని ఇటీవల అధికారులకు వినతిపత్రం ఇచ్చామన్నారు. అధికారులకు వేలంపై ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారం, వసతుల కల్పనపై లేదన్నారు. కనీస వసతులు కల్పించిన అనంతరం వేలం నిర్వహించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి అంజిరెడ్డి, సహాయ కార్యదర్శి శ్రీశైలం, యువజన నాయకులు ఆంజనేయులు, కోశాధికారి శ్రీనివాస్, బోయిని మల్లయ్య, మల్లయ్య, నయూమ్ పాల్గొన్నారు.

ఇంటింటి సర్వే సమగ్రంగా నిర్వహించాలి

రామడుగు: మిషన్ భగీరథ నీటి సరఫరాపై ఇంటింటి సర్వేను సమగ్రంగా నిర్వహించాలని ఎంపీడీవో రాజేశ్వరీ సూచించారు. మండలంలోని వెదిర గ్రామంలో బుధవారం సర్వేను ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వే నిర్వహిస్తున్న తీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి విషయాన్ని సర్వేలో చూపించాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్, అంగన్‌వాడీ టీచర్లు వంచ పద్మ, భాగ్యరాణి పాల్గొన్నారు. కోనరావుపేట అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీ చేసి కేంద్రంలో అందుతున్న పలు సౌకర్యాలను పరిశీలించారు.


వెదిరలో సర్వే పరిశీలిస్తున్న ఎంపీడీవో రాజేశ్వరి

విచారణ చేపట్టాలి

కరీంనగర్: దేశవ్యాప్తంగా ప్రభుత్వ మెడికల్ కళాశాలలో చదవడానికి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నిర్వహించిన నీట్ పరీక్ష ఫలితాలపై అనేక అనుమానాలు వెలువడుతున్న తరుణంలో పరీక్ష నిర్వహించిన తీరుపై కేంద్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మచ్చ రమేశ్ మాట్లాడారు. మే 5న నీట్ పరీక్షను నిర్వహించగా.. దాదాపు దేశవ్యాప్తంగా 24లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారన్నారు. ప్రకటించిన ఫలితాల్లో అనేక అవకతవకలు జరిగాయని విద్యార్థులు, తల్లిదండ్రులు అనుమానాలు వ్యక్తం చేసున్నారని అన్నారు.

సత్తాచాటిన విద్యార్థి

వీణవంక: మండలంలోని ఘన్ముకుల అరవింద్ స్కూల్‌లో చదివిన ధనుంజయ్ అనే విద్యార్థి 6వ తరగతి మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్షలో మండల టాపర్‌గా నిలిచాడు. ఈసందర్భంగా విద్యార్థిని బుధవారం పాఠశాల ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కరీంనగర్ జిల్లా :
9951602933, 9951602958, 9951602824
Office mail : knrjagati@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
రమేష్, ACO - 7997958214
కరీంనగర్ : రాజశేఖర్ - 9618304759
చొప్పదండి : ముండయ్య - 7997958217
మానకొండూర్ : మహేశ్ - 9573106760
హుజూరాబాద్ : ప్రశాంత్ - 7331119941
టోల్ ఫ్రీ నం. : 1800 425 9899